నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 21 మార్చి 2025 | పేజీలు 8

# పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా చూడండి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్


2లో

# దారుణ హత్య

### మద్యం మత్తులో తండ్రిని హతమార్చిన కొడుకు

## చుంచులూరు ఎస్సీ కాలనీలో



మద్యం మత్తు.. ఓ ప్రాణాన్ని బలి తీసింది. పక్కింటి వాళ్లో.. తోటి బంధువులో కాదు.. ఏకంగా తండ్రిని హత మార్చాడు ఆ కొడుకు. మద్యానికి డబ్బులు ఇవ్వ లేదనో.. ఇతర ఏ కారణాలు వల్లనో కానీ మొత్తానికి తండ్రిని దారుణ హత్య చేశాడు. దీంతో గ్రామంలోని ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతి చెందారు. ఈ సంఘటన జిల్లాలోని మర్రిపాడు మండలం సుంచులూరు ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోని మర్రిపాడు మండలం చుంచులూరు ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి 11 గంటల సమయంలో చీలపోగు చెన్నయ్య (43)ను కుమారుడు చీలపోగు శివకుమార్ అలియాస్ గిరి దారుణంగా కొట్టి హత మార్చాడు. మద్యం సేవించి ఇష్టాను సారంగా శివకుమార్ తండ్రిపై దాడికి దిగడంతో తీవ్ర గాయాలపాలై అక్కడి కక్కడే మృతి చెందాడు. కుమారుడు చేతిలో చెన్నయ్య హతమవ్వడంతో గ్రామంలో కలకలం రేపింది. మద్యానికి డబ్బులు ఇవ్వలేదనో మరి ఏదో కారణాల వల్ల ఏకంగా తండ్రిని హత్య చేయడం గ్రామంలోనే కాకుండా మండలంలో కూడా సంచలనాన్ని సృష్టించింది. తండ్రి చెన్నయ్య మృతి చెందడం తెలియగానే కొడుకు శివకుమార్ రాత్రికి రాత్రి -2లో

# అన్నదాతను ఆదుకోండి

## మాజీ మంత్రి కాకాణి వెల్లడి

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి - అధికారులు సమీక్షలకే పరిమితం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఉన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా మంత్రులు, అధికారులు సమీక్షలకే పరిమితమయ్యారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యం కోతలు మొదలయ్యాయని, గత మూడు వారాలుగా ఈ వరి కోతులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకో నెల రోజుల్లో కోతలు ముగియ నున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాము క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడడం జరిగిందన్నారు. గిట్టుబాటు ధరపై అధికారులతో చాలాసార్లు మాట్లాడామని, రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారన్నారు. ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని దళారులు రైతులను దోచుకుంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సమీక్షలు చేసుకోవడం తప్ప రైతులకు అండగా నిలిచే ప్రయత్నం చేయడం లేదన్నారు. 850 కేజీల కల్గిన పుట్టి రూ.19,720/-లకు గిట్టుబాటు ధరకు అమ్మాల్సిన ధాన్యం రూ.15 వేలు పలుకుతుందని చెప్పారు. బీపీటీ రకం పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధర లేక విలవిలలాడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ధాన్యం కళ్లంలో ఉన్నప్పుడే 24 వేలకు కొనుగోలు చేశారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని విమర్శించారు. వరి రైతుల బాధలు అరణ్యరోదనగా మిగిలాయని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వివరించారు. ఎకరా మీద దాదాపు గిట్టుబాటు ధర కన్నా.. రూ.20 వేలు నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే.. రూ.40 వేలు నష్టపోతున్నారు.. కౌలు రైతులైతే అప్పుల పాలయ్యారన్నారు. రవాణా సౌకర్యం లేదని, బస్తాలు కూడా రైతులకు ఇవ్వడం లేదని తెలిపారు. తరుగు కింద మిల్లర్లు పుట్టికి (850 కేజీలు) అదనంగా 150 కేజీలు రైతులు దగ్గర నుంచి దోచుకుంటున్నారు. అన్నదాత సుఖీభవ అంటూ పెట్టుబడి సహాయం 20 వేలు -మిగతా 2లో


2లో

## షుగర్ ఫ్యాక్టరీ

# కార్మికులను ఆదుకోండి

- అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి
- గత ఎమ్మెల్యే కమిషన్ల కోసం బకాయిలు నిలిపివేశారు
- బకాయిలు చెల్లించి, భూమిని సద్వినియోగం చేసుకోవాలి



## నిరుద్యోగ యువతకు ఉపాధి

# అవకాశాలు కల్పించాలి

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నూతన పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకు ఎక్కువ శాతం ఉపాధి కల్పించాలని శాసనమండలిలో గురువారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర తలసరి ఆదాయం, కొనుగోలు, జీఎస్‌డీపీ పెరగడం ఎంతో సంతోషమన్నారు. దీనికి కారణం 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నం, శ్రీ సిటీ, కృష్ణపట్నం సెజ్‌లను తీసుకొని రావడమేనన్నారు. పరిశ్రమల స్థాపనకు అనువుగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రాజశేఖర్ రెడ్డి.. రెండు పోర్టులను తీసుకువచ్చి ఏపీని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారని తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు నాలుగు పోర్టులు ప్రారంభించారని తెలిపారు. ఇలా ఆంధ్రప్రదేశ్లో విప్లవాత్మకమైన మార్పులు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మాత్రమే జరిగాయన్నారు. అలాగే విద్య, వైద్యం రెండు అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం అన్ని విధాల ముందుకుపోతుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి భావించి విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, గ్రామ వార్డు సచివాలయాలు, 17 నూతన వైద్య కళాశాలలు.. ఇలా అనేక మార్పులు తీసుకురావడంతో -మిగతా 2లో

## ఏపీలో ఎన్ని వన్‌ధన్ కేంద్రాలు

# ఏర్పాటు చేశారు ?



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ధన్ వికాస్ కేంద్రాలు (విడివికె) ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఏర్పాటు చేశారో తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు.

లోపల పేజీలో

# పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా చూడండి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేసి జిల్లా పారిశ్రామిక పురోభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పీఎంఈజీపీ రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జీఎం మారుతీ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్స్ ను వెంటనే పూర్తి చేయవలసిందిగా కందుకూరు సబ్ కలెక్టర్, ఆత్మకూరు ఆర్డీవోలను ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన సందర్భాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖలు ఉమ్మడి తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఇండస్ట్రియల్ పార్కుల్లో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి ఇదివరకే ఆమంచర్ల వద్ద కేటాయించిన భూమికి బదులు కేకే గుంట, అనంతవరం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న భూమిని పరిశీలించి కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు సూచించారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసీ అధికారులను సూచించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్, తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమశిల జలాల కేటాయింపు గురించి సాధ్యాసాధ్యాల నివేదిక సమర్పించాలని సోమశిల ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఏపీఐఐసీ జడ్ఎం శివకుమార్, డ్వామా పీడీ గంగా భవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డీటీసీ చందర్, కమిటీ సభ్యులు ఏపీకే రెడ్డి, ఒమ్మిన సతీష్, శ్రీనివాసులు, భక్తవత్సలం, వెంకటేష్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్ని వన్‌ధన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు ?

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ధన్ వికాస్ కేంద్రాలు (విడివికె) ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఏర్పాటు చేశారో తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం లోక్‌సభలో ఆయన గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌పై పలు అంశాలు ప్రస్తావించారు. గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ట్రైఫెడ్ ఎంతమేర సహకారం అందిస్తుందో తెలియజేయాలన్నారు. గిరిజనులు తమ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయించడానికి కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న ప్రోత్సాహంపై ఆరా తీశారు. గత రెండు సంవత్సరాలు. ప్రస్తుత సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆన్‌లైన్‌లో విక్రయించబడిన గిరిజన ఉత్పత్తుల విలువ ఎంత అని ప్రశ్నించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ధన్ వికాస్ కేంద్రాలు (విడివికె) ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 488 ఏర్పాటు అయ్యాయని చెప్పారు. అందుతో అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 166 కేంద్రాలు, శ్రీకాకుళంలో 106 కేంద్రాలు, విశాఖపట్నంలో 98 కేంద్రాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అత్యల్పంగా నెల్లూరు జిల్లాలో ఒకటి, ప్రకాశం జిల్లాలో ఒక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి జనజాతీయ వికాస్ మిషన్ (సీఎంజేవీఎం) పథకం కింద, ట్రైఫెడ్ ద్వారా గిరిజన కళాకారుల అభివృద్ధి, వారికి వివిధ గిరిజన ఉత్పత్తుల సేకరణ, పరికరాల అందజేత, అలాగే ప్రాథమిక, ద్వితీయ స్థాయి ప్రాసెసింగ్‌ను సులభతరం చేయడానికి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా ట్రైబెస్ ఇండియా అవుట్‌లెట్‌లు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్, ఆది మహోత్సవ్, ఆది బజార్ మొదలైన ఎగ్జిబిషన్‌ల ద్వారా గిరిజన ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్‌ను చేపడుతున్నామన్నారు.



ట్రైఫెడ్ ఆధ్వర్యంలో ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా గిరిజన ఉత్పత్తులను ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలో ప్రోత్సహిస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరంలో (ఈ ఏడాది జనవరి 31 వరకు) ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.16.64 లక్షల విలువైన గిరిజన ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో విక్రయించబడ్డాయని కేంద్ర సహాయ మంత్రి తెలియజేశారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

- అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి
- గత ఎమ్మెల్యే కమిషన్ల కోసం బకాయిలు నిలిపివేశారు
- బకాయిలు చెల్లించి, భూమిని సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో 3 వేల మంది కార్మికులు పని చేసే వారన్నారు. వారిలో చాలా మంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకు తిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించుకుండా నిలిపివేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలు సరిగా రావడం లేదన్నారు. సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## చుంచులూరు ఎస్సీ కాలనీలో దారుణ హత్య





(మొదటి పేజీ తరువాయి)

పరారయ్యాడు. ఈ నేపథ్యంలో మర్రిపాడు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా.. గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సంఘటన విషయం తెలియగానే మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు తోటి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి ఆత్మకూరు సీఐ గంగాధర్‌కు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు సీఐ గంగాధర్ సంఘటన స్థలానికి చేరుకొని వివిధ కోణాల్లో హత్యకు గల కారణాలను పరిశీలించారు. ఈ తరుణంలో మృతి చెందిన చెన్నయ్య మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదాతను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తానని, మోసం చేసి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని చెప్పారు. అధికారులు రకరకాలైన సమావేశాలు, మీడియా సమావేశాలు పెట్టడం తప్ప, వాస్తవ రూపం దాల్చడం లేదు.. ధాన్యం కొనుగోలు జరగడం లేదు.. మధ్యలో దళారులు దోచుకుపోతున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ గత ప్రభుత్వ వైఫల్యమని మాట్లాడతున్నారని, నెల్లూరు జిల్లాలో గతంలో ధాన్యం రేటు మంత్రికి తెలియదు కాబట్టి అలా మాట్లాడుతున్నారన్నారు. కౌలుదారులకు పెట్టిన ఖర్చులకు, వడ్డీలు కట్టే పరిస్థితి కూడా లేదని, పెట్టిన పెట్టుబడి రాక ఆత్మహత్య చేసుకునే స్థితిలో రైతులు ఉన్నారన్నారు. సివిల్ సప్లై మినిస్టర్‌గా ఉండే వ్యక్తి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. రైతులకు సరిపోయేంత నిధులు కూడా బడ్జెట్లో కేటాయించలేదని వివరించారు. సోమిరెడ్డి పెట్టే సమావేశాలు బ్లాక్‌మెయిల్ సమావేశాలులాగా కనిపిస్తున్నాయని, వరి పంట వస్తే సోమిరెడ్డి పంట పండుతుంది.. కానీ రైతులు పంటకు ధర రాక నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులకు అన్యాయం చేసిన వారవుతారని, ధాన్యం కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు వచ్చినట్టు మాకు అనుమానం ఉందన్నారు. అన్నదాత నష్టపోవడం, కన్నీరు కార్చడం ఈ సమాజానికి అరిష్టమని, అన్నదాత ఆందోళన చెందడం మంచిది కాదని పేర్కొన్నారు. రైతుని అడ్డుపెట్టుకొని దోచుకునే విధానానికి స్వస్తి పలికి చిత్తశుద్ధితో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రైతులకి పూర్తిస్థాయిలో మద్దతు ధర అందాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోళ్లు జరగాలని కోరారు. రైతు కనీస గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నాడని, రైతులకు అన్యాయం చేయకుండా, అధికారులు వాస్తవాలు ప్రభుత్వానికి తెలియజేసి ఈ జిల్లాలో రైతాంగాన్ని కాపాడాలని సూచించారు. లేనిపక్షంలో రైతులకి గిట్టుబాటు ధర ఇచ్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామన్నారు.

### నిరుద్యోగ యువత ఉపాధి

## అవకాశాలు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడి పరిశ్రమలు రావటానికి అనువైన వాతావరణం ఏర్పడిందన్నారు. అంతకుముందు ప్రభుత్వాల కంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎక్కువ పెట్టుబడులు వచ్చి తక్కువ ల్యాండ్‌ను వినియోగించుకుని పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అన్ని అభివృద్ధి చెంది ఏపీ పరిశ్రమల స్థాపనకు అనువుగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం పెరిగినప్పటికీ పేదరిక నిర్మూలన పూర్తిగా జరగలేదన్నారు. పేదరికం పోవాలంటే పూర్తి స్థాయిలో పరిశ్రమల స్థాపన జరగాలన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో మంత్రులు దావోస్‌లో పర్యటించి పరిశ్రమల స్థాపనకు చర్చలు జరిగాయన్నారు. ఆ చర్చలు సఫలీకృతమై ఏపీలో మరిన్ని పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు ఏర్పాటులో ఎక్కువ శాతం స్థానికులకే ఉపాధి అవకాశాలు దక్కే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.స్థానికులకు ఉద్యోగ కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కూడా ఉండాలని వారందరికీ కనీసం వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రశాంతంగా మర్రిపాడులో పది పరీక్షలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా గుర్తించి అధికారులు 10 పరీక్షలను జరుపుతున్నారు. ఈనేపథ్యంలో మండల పరిధిలోని పొంగూరు, నందవరం హైస్కూలు, మోడల్ స్కూలు, మర్రిపాడు హైస్కూలు, చిలకపాడు, కదిరినాయుడుపల్లి, చుంచులూరు, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలో 144 సెక్షన్ విధించి పగడ్బందీగా పది పరీక్షలను కొనసాగిస్తున్నారు. విద్యార్థులు సమయపాలన పాటించి 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకొని హాజరవుతున్నారు. అంతేకాకుండా వైద్య సిబ్బంది కూడా విద్యార్థులకు అస్వస్థత గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యగా పరీక్షా కేంద్రాల వద్ద ఉంటున్నారు. ఇప్పటికే తెలుగు హిందీ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు పూర్తయ్యాయి. ఇక ఇంగ్లీషు మ్యాథమెటిక్స్ సైన్స్ సోషల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు తగు సమయాన్ని కేటాయించి ఆ సబ్జెక్టులపై పట్టు సాధించేలా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ మర్రిపాడులో 10 పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి.



# ప్రమాదంలో మృతి చెందిన మల్లారపు శివయ్యకు టీడీపీ అండ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శివయ్యకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. యువ మోర్చా అధ్యక్షులు కంచర్ల మురళి జరిగిన ప్రమాదం గురించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి మృతుని వివరాలు తెలియజేశారు. పేద కుటుంబం, తెలుగు దేశం కుటుంబ సభ్యుడని తెలిసిన వెంటనే స్పందించిన ఉదయగిరి ఎమ్మెల్యే జలదంకి మండల నాయకులకు శివయ్య కుటుంబానికి అండగా నిలవాలని టీడీపీ బీమా వర్తించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. యూనిట్ ఇన్‌చార్జ్ స్వర్ణ కొండప నాయుడు సహచర నాయకులతో కలిసి మృతుని నివాసానికి చేరుకొని వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ప్రమాదం కేసు నమోదు చేయించి, పోస్టుమార్టం రిపోర్ట్ తదితర అంశాలు తీసుకోవాల్సిన చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. మృతునిది జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారం సూరి సుబ్బయ్య ఎస్టీ కాలనీ కాగా బిట్రగుంట నుండి బీకే అగ్రహారం వెళ్తుండగా 18వ తేదీ సాయంత్రం 4:50 నిమిషాల సమయంలో తాళ్లూరు వద్ద ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో శివ(42) మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. శివయ్య టిడిపి సభ్యత్వం పొంది ఉన్నందున ప్రమాద బీమా సుమారు 5లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది. బీమా వర్తించేందుకు కావలసిన రిపోర్టులను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బీమా కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. శివ అంత్యక్రియల్లో బీజేపీ నాయకులు కంచర్ల మురళి స్వర్ణ, కొండపు నాయుడు, లింగంగుంట దశరథ, రామానాయుడు, వంటేరు రాకేష్, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, కావలి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల ఫిట్నెస్‌పై శిక్షణ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పనుల పరిస్థితి కార్యాలయం నందు గురువారం పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి హైదరాబాదు నుండి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్లు డాక్టర్ రమేష్, డాక్టర్ సంతోష్ కుమార్లు వారు మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవించడానికి ఆరోగ్యకరమైన జీవితాన్ని నాణ్యమైన ఆహారాన్ని తిని ఉద్యోగస్తులు తమ విధులు నిర్వహించుటకు ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం ఈ ఆరోగ్యం సమతుల్యంతో ఉంటే ఆ మనుషులు విధులు సక్రమంగా నిర్వహిస్తారు. ఈ విధులు సక్రమంగా నిర్వహించాలంటే ముందు ఉద్యోగస్తులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తము ఫిట్నెస్‌గా ఉన్నామా.. లేదా అనేది ఒకసారి పరీక్షించుకోవాలని, ఎక్సర్సైజులు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి శరీరానికి కావలసిన వ్యాయామం చెయ్యాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి, ఏవో సంధ్య లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మకూరులో ఘనంగా అజయ్‌కుమార్ జన్మదినవేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పర్యవేక్షణలో జనసేన నాయకులు అజయ్‌కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక బైపాస్‌రోడ్డులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో జనసేన సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో పెద్ద ఎత్తున రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. గర్భిణీలకు ప్రత్యేకంగా పండ్లు, పండ్ల రసాలు తదితరాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌పేట మండల జనసేన అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు జనసేన సంగం మండల సీనియర్ నాయకుడు దాడి భానుకిరణ్, ఆత్మకూరు పట్టణ జనసేన నాయకుడు గడ్డం వంశీ, రూరల్ నాయకులు పసుపులేటి శ్రీరామ్, పవన్, భానుచంద్ర, వినయ్, చంద్రారెడ్డి, వెంకటేష్, నజీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ఈఈని కలిసిన టీడీపీ నాయకులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస కుమార్‌ను టీడీపీ సీనియర్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సోమశిల మాజీ ఎంపీటీసీ టీడీపీ సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య, పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కొప్పాల నరసింహులు, పోకల శ్రీనివాసులురెడ్డి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి కృషి చేయాలని తమ వంతు సహకారం ఉంటుందని వారు తెలిపారు.

## నేటి నుంచి ఆధార్ క్యాంపులు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విడవలూరు, వావిళ్ళ, రామతీర్థం సచివాలయాల నందు నేటి నుంచి రెండు రోజుల పాటు ఆధార్ క్యాంపులు నిర్వహించినట్లు ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామ గ్రామ పంచాయతీలలోని ప్రజలందరూ క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరింది.

## 27న ఎంపీపీ ఎన్నిక

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండల పరిషత్ అధ్యక్షురాల ఎన్నికను ఈనెల 27వ తేదీన నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలైందని ఎంపీడీవో నగేష్ కుమారి గురువారం తెలిపారు. మండల కేంద్రమైన విడవలూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ ఎంపీపీ ఎన్నికకు ఎన్నికల అధికారిగా పంచాయతీరాజ్ డిఈఈ బి మోహన్‌ను నియమించినట్లు ఆమె తెలిపారు. 27వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే ఈ ఎన్నికల ప్రక్రియకు అందరూ ఎంపీటీసీలు హాజరు కావాలని ఆమె కోరారు.

## కమ్మవారిపాలెంలో మహిళలపై దాడి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కమ్మవారి పాలెం గ్రామంలో మహిళలపై ఆ గ్రామానికి చెందిన కరియావుల కుమార్ అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితులు కథనం మేరకు వివరాలు పమిడి రాములమ్మ, ఆమె సోదరి విజయమ్మ అలాగే రాములమ్మ కుమారుడు శివప్రసాద్ లు ఇంట్లో ఉండగా కుమార్ విపరీతంగా మద్యం తాగి ఉద్దేశంగా పూరితంగా ఇంట్లో చొరబడి ముగ్గురిని గాయపరిచాడు. ఈ దాడి పాత కక్షలు అనే పద్యంలో దాడి చేస్తున్నట్లు తెలుస్తుంది. గాయపడిన విజయమ్మ, రాములమ్మ శివప్రసాదులను చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు జలదంకి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాలెండర్ల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ముద్రించబడిన ఉగాది క్యాలెండర్లను గురువారం సేవాసమితి సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పోలీస్టేషన్లోని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ మిల్కిరోషన, ఎంఈవో షేక్ మస్తాన్ వలి చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాల సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను ముద్రించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు సుధాకర్, పెంచలరత్నం, నరసింహులు, మాలకొండారెడ్డిబీ రమణారెడ్డి, కొండారెడ్డి, మధుసూదన్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 24,289 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



## రైతుల ఖాతాలకు రూ.52.10కోట్లు నగదు జమ : జేసీ కార్తీక్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 24,289 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 3582 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 52.10 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసీ తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

# ఆర్ఎస్ఆర్‌లో కాలేజ్ మ్యాగజైన్ 2కె24 ఆవిష్కరణ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'సంహిత' పేరుతో 'కాలేజ్ మ్యాగజైన్ 2కె24' ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మ్యాగజై నందు 2024 జనవరి ఒకటో తేదీ నుండి 31 డిసెంబర్ 2024 వరకు కళాశాలలో జరిగినటువంటి అన్ని కార్యక్రమాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఫ్యాకల్టీ ప్రోత్సాహాలు అంటే ఈ సమయంలో ఏఏ ఫ్యాకల్టీ ఎన్‌పీటీఎల్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, పేపర్ ప్రజెంటేషన్‌లలో పార్టిసిపేట్ చేసి ఉత్తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలను పొందిన ఫ్యాకల్టీని ఈ మ్యాగజై నందు ప్రచురించడం జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో, వివిధ కళాశాలలో ప్రశంసా పత్రాలను పొందిన వారిని గుర్తించి వారి ప్రశంసా పత్రాలను ఈ మ్యాగజై నందు పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాల మేనేజ్మెంట్ విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అందించినటువంటి సౌకర్యాలు, ఇతర వివరాలు కూడా పబ్లికేషన్ చేయడం జరిగిందని జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, యూనివర్సిటీ స్థాయిలో, జిల్లాస్థాయిలో కళాశాల తరఫున పొందినటువంటి అన్ని వివరాలను ఈ మ్యాగజై నందు ప్రింట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మ్యాగజైన్ వల్ల విద్యార్థిని విద్యార్థులలో అలాగే అధ్యాపకులలో పోటీ తత్వం పెరిగి లేటెస్ట్ సాంకేతిక విద్యలో వచ్చినటువంటి మార్పులను, క్రొత్తదనాలను బాగా తెలుసుకునుటకు వీలుగా తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏవోఆర్వి రమణారెడ్డి, మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ ఎస్‌డి ముజాహిద్దీన్, మ్యాగజైన్ కో ఆర్డినేటర్స్, అన్ని విభాగాలు అధిపతులు పాల్గొని మ్యాగజైన్‌ను ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు.

## సదరం క్యాంపును తనిఖీ : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జరుగుతున్న సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రిజిస్ట్రేషన్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికి అదేరోజు పరీక్షలు పూర్తి చేసి పంపించాలన్నారు. క్యాంపుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు, ఆహారం తదితర వసతులు కల్పించాలన్నారు. దివ్యాంగులకు ఐడి కార్డులు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వినికిడి పరికరాలు అవసరమైన వారికి గొలగమూడిలో సీఆర్‌సీ సెంటర్ అనుసంధానంతో వినికిడి పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరిడెంట్ డా.నరేంద్ర, డా.మస్తాన్ భాషా, డా.గంగాధర్ తదితరులు క్యాంపు నిర్వహిస్తున్న తీరును వివరించారు.

### జనసైనికుల బిడ్డలకు విద్యనందిస్తూ..

## వేములపాటి అజయ్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ జనసేన క్రియాశీలక సభ్యుడు చెరుకూరు సుబ్బు అకాల మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా వారి బిడ్డలకి ఫీజుకట్టి.. శుభకార్యాలందు వేడుకలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయండి అన్న జనసేన నాయకులు ఏపీ టెట్కో చైర్మన్ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జన్మదిన సందర్భంగా ఈ రోజున స్కూల్ యాజమాన్యానికి మిగిలిన ఫీజు బకాయి చెల్లించి ప్రతి జనసైనికుని కుటుంబానికి మద్దతుగా నిలవాలన్న వారి సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, నెల్లూరు సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల అండగా నిలబడినందుకు కృతజ్ఞతలు తెలిపి జనసేన నాయకులు వేములపాటి అజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## తరచుగాదర్శనమిస్తున్న హరిదాసులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ వస్తుందంటే పల్లె ప్రాంతాలలో పలు రకాలకు చెందిన కళాకారుల సందడి ఎక్కువగా ఉండేది కానీ రాను రాను వారి యొక్క ప్రాబల్యం తగ్గిపోతూ కనిపించే సందర్భాలే తక్కువగా అవుతున్నాయి. అందరికంటే ముఖ్యంగా సంక్రాంతి పండుగ సీజన్లో హరిదాసులు ప్రతిరోజు వేకువ ఝామునే హరినామ సంకీర్తనలతో పల్లె పల్లెలు తిరుగుతూ ప్రజలను మేల్కొల్పేవారు. వారి యొక్క హరినామ సంకీర్తనతో ప్రజలు మేల్కొని వారికి దక్షిణ ఇచ్చేవారు ఎవరికి తోచిన విధంగా బియ్యం నగదు అందజేసి ఆ శ్రీహరి యొక్క ఆశీస్సులు పొందేవారు ఇటీవల కాలంలో ఈ హరిదాసులు నామ మాత్రంగా తరచుగా కనిపిస్తూ ఉన్నారు. గతంలో పండుగ సీజన్ వచ్చిందంటే గంటల సాహెబు ఇంటింటికి వచ్చి గంటల మోగిస్తూ వేకువ తొలిచామున సందడి చేస్తూ భిక్షాన్ని తీసుకునేటువంటి వారు కాటిపాపలు బుడబుక్కల వారు తదితరాలకు చెందిన వృత్తుల వారు ఈ పండుగ సీజన్లో సందడి చేస్తూ ఉండేవారు కానీ వారిని ఆదరించడం తక్కువ కావడం లేక ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరగడంతో పల్లెలకు రావడం తగ్గిపోతుంది. వింజమూరు పరిసర ప్రాంతంలోనే హరిదాసులు ఈ ప్రక్క పల్లెల్లో వేకువ ఝామున నే వచ్చి పలకరించి తనకు కావలసిన దక్షిణను తీసుకు వెళుతున్నారు. ఈ హరిదాసులు సంక్రాంతి పండుగ మూడు రోజులు తప్పక వచ్చి ప్రజలను ఆశీర్వదించి వెళుతుంటారని ప్రజలు భావిస్తున్నారు.

## ఐదు లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలో గంగమెట్ట ప్రాంతంలో మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద నుండి సుమారు 200 మీటర్లు సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపట్టారు. ఆ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం కళాశాల బాలుర వసతిగృహం నివాసాలు ఉన్నప్పటికీ సరియైన రహదారి లేక ఆ ప్రాంతవాసులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు పంచాయతీ నిధులతో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషిచేశారు. కార్యక్రమంలో డీఈ సిహెచ్ మణికుమార్ పీఆర్ఏ ఈ తిరుమలయ్య నాయకులు చేబ్రోలు వసంతరావు గోసు మహేష్ భోజనపు ఆనంద్ తదితరులు ఉన్నారు.

## అడిషనల్ పీపీకి శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సీనియర్ న్యాయవాది నెల్లూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుందర యాదవ్ ఫ్యామిలీ కోర్టు అడిషనల్ పీపీగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేసిన ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల నాగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

## దేవరపాలెంలో కుష్టి వ్యాధిపై అవగాహన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దేవరపాలెం గ్రామం గిరిజన కాలనీ నందు గురువారం కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యూక్లియర్ డాక్టర్ సీహెచ్ సురేంద్రబాబు మాట్లాడుతూ.. ఇప్పటికీ కుష్టి వ్యాధి పట్ల అనేక మూఢనమ్మకాలు చోటు చేసుకున్నాయని తెలియజేశారు. అదేవిధంగా సకాలంలో వ్యాధిని గుర్తించి మూఢనమ్మకాలు విడనాడి ఎండీటీ మందులు వాడితే అంగవైకల్యం నివారించవచ్చునని ఆయన పేర్కొన్నారు. అలాగే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకొని మందులు వాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డీపీఎంఓ ఎం.మోహన్ రామ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోతిర్మయ, ఏఎన్ఎం అపర్ణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాకు తెలియకుండా..

### న్యాయం చేయాలని మహిళా ఆవేదన

# జామాయిల్ పంటను అమ్ముకుంటున్నారు..





**జలదంకి, మేజర్‌న్యూస్ :** మాకు తెలియకుండా మా నాన్న పొలంలో ఆయన రెండవ భార్య దేవసేనమ్మ ఆమె కుమార్తెలు స్పందన, వందనలు జామాయిల్ పంటను కొట్టుకొని అమ్ముకుంటున్నారని మొదటి భార్య కుమార్తె రత్నకుమారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలదంకి మండలంలోని రామవరప్పాడు గ్రామానికి చెందిన వర్ధినేని మహేశ్వరరావు, అలియాస్ ఉమామహేశ్వరరావు అయినా మా నాన్నకు ఇద్దరు భార్యలు ఉన్నారు మొదటి భార్య సుజాతకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రత్నకుమారి రాజేశ్వరి లు ఉన్నారు. ఉమామహేశ్వరరావుకు గ్రామంలో 32 ఎకరాలు జామాయిల్ తోట ఉంది ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మొదటి భార్య కుమార్తె రత్తకుమారి మాట్లాడుతూ.. మా నాన్న ఉమామహేశ్వరరావు 2021 మరణించాడని, మా నాన్నకు ఉన్న 32 ఎకరాల పొలంను మొదటి భార్య అయిన మా అమ్మ సుజాతకు తెలియకుండా రెండవ భార్య దేవసేనమ్మ వారి కుమార్తెలు స్పందన, వందనలు ఆ పోలాన్ని స్వాధీనం చేసుకున్నారని వాపోయారు. దీన్ని గమనించిన నేను మా అమ్మ కుమార్తె రాజేశ్వరులు ముగ్గురం కలిసి కోర్టును ఆశ్రయించగా కోర్టు వారికి సమన్లు పంపించిందని తెలిపారు. ఆ పొలంలో ఎలాంటి జామాయిల్ కొట్టకుండా ఉండాలని కోర్టు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఆ పొలం వద్ద హెచ్చరిక నోటీసులు కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దీనికి సంబంధించి లాయర్ ద్వారా వివిధ పత్రికల్లో పచురిత మైనట్లు తెలిపారు. అయితే మా నాన్న రెండో భార్య కుమార్తెలు మాకు తెలియకుండా ఆ పొలంలో జామాయిల్‌ను కొట్టు కొని అమ్ముకుంటున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు మా ఫిర్యాదును కూడా సేకరించలేదని వాపోయారు. దీంతో ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం పొలంలో జామాయిల్ ను కొట్టి లారీలకు ఎక్కిస్తున్నారని అదేమని అడిగితే మమ్మల్ని భయపెడుతున్నారని ఆమె తెలిపారు. దీనిపై పోలీసులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# 23న ఆత్మీయ సమావేశం, ట్రై సైకిల్స్ పంపిణీ

- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ
- కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం
- భారీ స్థాయిలో ఏర్పాట్లు.. ముమ్మరంగా సాగుతున్న పనులు
- హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులకు ఆసరాగా నిలిచేందుకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఆత్మకూరుకు చేరుకుంది. ఈ నెల 23న ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా.. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్ని నియోజకవర్గాల్లో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గవ్యాప్తంగా దివ్యాంగులను గుర్తించి వారికి విపి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువైన ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందిస్తున్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో ట్రై సైకిళ్ల పంపిణీ పూర్తి చేశారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు విజయవంతంగా నిర్వహించగా భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గాల పరిధిలో దాదాపు 500మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. ఇక ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈ నెల 23న ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నందు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ దాదాపు 150 మందికి పైగా ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఆత్మకూరులో కార్యక్రమ నిర్వహణ కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రౌండ్ క్లియరెన్స్ చేశారు. జేసీబీలు పెట్టి మైదానాన్ని శుభ్రం చేశారు. షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. ట్రై సైకిళ్ల పంపిణీకి, ఆత్మీయ సమావేశానికి వేర్వేరుగా వేదికలు నిర్మిస్తున్నారు. సమావేశాలకు వచ్చేవారి కోసం ప్రత్యేకంగా భోజన వసతి కల్పిస్తున్నారు. ట్రై సైకిళ్ల లబ్ధిదారులకు ఉదయం టిఫిన్ కూడా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎందరో అనారోగ్య పీడితులకు చంద్రబాబు నాయుడు ప్రాణ బిక్ష పెడుతున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. రోడ్డు ప్రమాదానికి గురై నెల్లూరు అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బుచ్చిరెడ్డి పాళెం రామకృష్ణ నగర్‌కు అందగుంట హరీష్ కుటుంబ సభ్యులకు తాడేపల్లి లోని ఆమె కార్యాలయంలో 8లక్షల రూపాయలు లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు. అందగుంట హరీష్ ప్రస్తుతం నెల్లూరు అపోలో హాస్పిటల్లో ప్రాణాపాయ పరిస్థితిలో వున్నాడు. అత్యవసర వైద్య సేవలకు దాదాపు 10లక్షలకు అవసరమన్నారు డాక్టర్లు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడలో వున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకెళ్లి తమగోడు వెళ్ళబోసుకున్నారు హరీష్ కుటుంబ సభ్యులు. మానవతా ధృక్పధంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పరిస్థితి వివరించి అత్యవసర వైద్య చికిత్స కోసం 8 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ సాధించారు. బాధితుడి సమీప బంధువు వాకాటి శివరామకృష్ణకు 8లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు. ఆపత్కాలంలో ఆదుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు అపోలోలో చికిత్స పొందుతున్న హరీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డీసీపల్లిలో పొగాకు ధరలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో రెండవ రోజు గురువారం పొగాకు కొనుగోళ్లు కొనసాగాయి. ఈ నేపథ్యంలో వేలం కేంద్రానికి రైతులు 269 పొగాకు బేళ్లను తీసుకు రాగా వాటిలో 245 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాల వల్ల 17 బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజ శేఖర్ తెలిపారు. వాటిలో నోబిడ్-10, సీఆర్-7గా పరిగణించబడ్డాయి. వేలంలో 8 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 96,94,824 లక్షల రూపాయలు వెచ్చించి 34,950 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట ధర 280రూపాయలు పలుకగా కనిష్ట ధర 270 రూపాయలు పలికి సరాసరి మొత్తం మీద 277.19 రూపాయలుగా నమోదయింది.

## ఏఎస్ పేట సచివాలయంపై దాడి

- సచివాలయ కిటికీ అద్దాలు ధ్వంసం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన సచివాలయం సిబ్బంది





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సచివాలయం పై కొందరు వ్యక్తులు దాడికి దిగి కిటికీ అద్దాలను ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకుంది గ్రామంలో మానసిక రోగుల సంరక్షణ కేంద్రం నడుపుతున్న షరీఫ్ అనే వ్యక్తి మద్యం మత్తులో సచివాలయం ఆవరణలోకి ప్రవేశించి సచివాలయం కిటికీల అద్దాలను పగలగొట్టి ధ్వంసం చేసినట్లుగా ఏఎస్ పేట పంచాయతీ కార్యదర్శి షరీఫ్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి సమయంలో షరీఫ్‌తోపాటు గండువారిపల్లి గ్రామానికి చెందిన మస్తాన్‌తో సహా మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నట్లుగా కార్యదర్శి పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ ఏ.సైదులు విచారణ చేపట్టి నిందితుల పైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో ప్రసన్నకుమారి సచివాలయం వద్దకు వెళ్లి సంఘటనను పరిశీలించారు.

## డ్రాపవుట్స్ వివరాలు సేకరించండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో పాఠశాలల సముదాయాల పరిధిలో విద్యార్థుల డ్రాపవుట్స్, రీ జాయినింగ్ వివరాలను సేకరించి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియచేయాలని ఎంఈవో షేక్ మస్తాన్వలి సూచించారు. గురువారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో సీఆర్‌ఎంటీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాప్-4 పరీక్షలకు సంబంధించిన మార్కులను త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డు లేని విద్యార్థుల వివరాలు, అపార్ ఐడీ వివరాలు దగ్గర ఉంచ కోవాలన్నారు. అనంతరం ఏపీ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశ పరీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. గురుకుల పాఠశాలలో విలువలతో కూడిన విద్యనందించడంతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును సాధిద్దాం

## వెలుగొండ జలాల సాధన సమితి ఆహ్వానం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం, ప్రకాశం కడప నెల్లూరు జిల్లాలోని వలస ప్రాంతాల అభివృద్ధి కోసం అలాగేఅసమాన అభివృద్ధికి వెలుగొండ ప్రాజెక్టు సాధన ధ్యేయంగా పనిచేయాలని వెలుగొండ జలాల సాధన సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిష్ట దరిద్రంలో కొట్టుమిట్టాడుతూ వలసలతో అనారోగ్యంతో జనసాంద్రత తగ్గిపోయి గ్రామాలు ఒకవైపు అభివృద్ధి అయిన ప్రాంతాలనుంచి ఒక ఎకరా కొనుక్కొని ఈ ప్రాంతంలో 100 ఎకరాలు కొని ఈ భూ ఖండాలకు యజమానులై మన ప్రాంతానికి మనమే కూలీలుగా మన ప్రాంతంలో ఉన్న సాగు యోగ్యమైన లక్షలాది ఎకరాల భూములను ఇతరులకు అప్పజెప్పి మనం మళ్ళీ మాతృభూమి వైపు తిరిగి చూడకుండా శృతిర్గ తీరాలకు జీవన ప్రయాణం సాగిస్తున్న మన ప్రాంత ప్రజలకి ఈ సమస్య గురించి అందరికీ తెలిసింది. అయినా పరిష్కారం కొరకు ఏదైనా సందర్భంలో ఉన్న ఈ విషయం చర్చిస్తే మనకెందుకులే అని ధోరణి ఈ ప్రాంతానికి పెట్టిన భావ దారిద్రం వలన ఈ స్థితి దాపరిచింది రాజకీయాల్లో ఏ పార్టీ వారైనా ఏ సామాజిక వర్గమైన ఈ ధోరణ వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు అన్యాయానికి బలైపోతున్నారు. వారి ఆలోచనలు ఈ ప్రాంతం పట్ల ప్రభుత్వాల్లో కూడా ఎటువంటి మార్పు లేదు ఇప్పటికి కూడా లక్షలాది ఎకరాలు సాగు ఒక అవకాశం ఉండి వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాక పొలాలు బిల్లుగా మారుతున్నావి ఇంకా కొన్ని సంవత్సరాల్లో మీ ప్రాజెక్టు పూర్తయినట్లయితే ఈ వేసవికాలంలో చెట్లిండి పోతాయి. ఆ తర్వాత మనసులో ఏమైపోతారో తెలియని పరిస్థితిలో మన ప్రాంతం ఉందన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. రాజకీయాల ప్రస్తావన లేకుండా ప్రజల అవసరమని జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరియసి అన్న శ్రీరాముని వచనం చూస్తే పుట్టిన గ్రామం స్వర్గము లాంటిది గ్రామాన్ని వదిలేస్తే మరో జన్మ ఎత్తినట్లే అని మన పూర్వీకులు ప్రవచించారు కావున తమరు ఆలోచించి విజ్ఞులైన మీరు ఈ సమావేశానికి విచ్చేసి సమావేశంలో మీ ఆలోచనలో తెలియజేయాలని కోరుతున్నాము. ఇందులో రాజకీయ చర్చ ఉండదు ఎమోషన్ ఉండదు. ఎన్ని పనులు ఉన్నా తప్పక రావాలని కోరుతున్నారు ఇందులో మేధావులు అనుభవంలో డాక్టర్లు లాయర్లు ఇంజనీర్లు ఇరిగేషన్ నిపుణులు టీచర్లు ఇతర యువజన మండల గ్రామ నాయకులు పాల్గొంటారు. మనం ఎప్పుడు పుట్టామో తెలియదు గాని మళ్లీ మళ్లీ మరణించిన చోటే జన్మిస్తున్నాం. మన దేహం ఈ దేశంలో కరిగిపోయి మన కన్ను గుడ్లు కన్నీరై స్రవిస్తే ఏ దేశం గంగా సింధు మైదానం అయింది మన సిరుల నుండి మన జీవన దాతలు శ్రవిస్తే ఈ దేశం సస్యసేవనమై సిరులు కురిసింది. కానీ ఇప్పుడు కళకళలాడిన పల్లెలన్నీ



స్మశానాలై పీనుగుల పంటను తలపిస్తున్నాయి. ఇప్పుడు వెలుగొండ నాగార్జునసాగర్ కుడి కాలువ సోమశిల హై లెవెల్ కెనాల్ నామవాచకాలు కాదు సర్వనామాలు ఒక కనిగిరి ఉదయగిరి వెంకటగిరి కొండేపి కందుకూరు దర్శి ఆత్మకూరు గిద్దలూరు ఎర్రగొండపాలెం మార్కాపురం అన్ని సర్వనామాలే ఇక్కడ ప్రతి పల్లె ఒక వెలుగొండ రగిలే రాచకొండ ప్రతిపల్లె ఒక జన సమూహాల గాయం వలసల గాయాలు సమూహాలు తరతరాలగా స్వతంత్రం దేశంలో అశ్వతంత్రులమై అవమానాలకు మన ప్రాంత మానవ బంధానికి గురై చిత్రహింసల పాలై నీరులేక ఏడవటానికి కంటిలో నీరులేక కనుగుడ్లు కూడా మెదడుకు అతుక్కుపోయి ఉన్నాయి. ఇప్పటికి అన్నం కోసం ఆకలితో వ్యాధులతో కిడ్నీలు ఇడ్లీగా చెడిపోతే డయాసిస్ సెంటర్లపై బతుకుతున్న వాళ్లు వేసవిలో మా దాహం తీర్చమని దేహిని అడిగిన చెల్లించని ధన మదాందుల ప్రభుత్వ రాజ్యములలో పిడికిలి చివరగా బిగిస్తున్న వాళ్ళం. పిడికెడు అన్నం కోసం ప్రజలకు ప్రాజెక్టు కోసం పోరాటం చేయాల్సి ఉంటుంది. అనంతరం డాక్టర్ కే.మాశిలమని మాట్లాడుతూ.. వెలుగొండ సాధన ఆవశ్యకతను దానివల్ల ప్రయోజనాలను వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయినట్లైతే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ గండిపాలెం రిజర్వాయర్లు పూర్తి సామర్థ్యాన్ని పెంపొందించు కుంటాయని తద్వారా వేలాది ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. కాబట్టి నాయకులు పార్టీలకు అతీతంగా సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత వాసుల సేవ కోసమే ఉన్నానని వారి సంక్షేమం కళ్ళారా చూడాలన్నదే మా లక్ష్యమని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు సాధన జరిగినట్లయితే ఈ ప్రాంతమంతా సస్య శ్యామలమై విరాజిల్లుతోందని అంచేత పార్టీలకతీతంగా అందరూ సమిష్టిగా కృషి చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు రాజగోపాల్ రెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మట్టే హరి నారాయణ మల్లికార్జున మెంటా రమేష్ పొన్నూరు ప్రకాశం తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఏపీ టెట్కో చైర్మన్ వేములపాటి జన్మదిన వేడుకలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్, ఏపీ టెట్కో చైర్మన్ వేములపాటి అజయకుమార్ జన్మదిన వేడుకలను నెల్లూరు జిల్లా జనసేన నేతలు ఘనంగా నిర్వహించారు. జనసేన నెల్లూరు రూరల్ సమన్వయ కర్త, జిల్లా కోర్ కమిటీ సభ్యులు కాకు మురళిరెడ్డి ఆధ్వర్యంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు మద్రాస్ బస్టాండ్ సెంటర్ వద్ద గల వినాయక స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి, 101 టెంకాయలు కొట్టి స్వామివారికి హారతి సమర్పించారు. అదేవిధంగా గోత్ర నామ అర్చన చేసి, అజయ్ కుమార్, పవన్ కళ్యాణ్, నాగబాబు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా జనసేన కోర్ కమిటీ సభ్యుడు కాకు మురళిరెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీకి అంకితభావంతో సేవ చేస్తున్న, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్, ఏపీ టెట్కో చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ జన్మదినాన్ని అందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అజయ్ నిజమైన ప్రజానాయకుడు. ఒక వైపు జనసేన పార్టీని బలోపేతం చేస్తూనే, మరో వైపు ప్రభుత్వ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, తన శక్తినంతా పార్టీకి అంకితం చేసి పనిచేస్తున్నారని, ఆయన ఆచరణ ద్వారా మనందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అటువంటి గొప్ప నాయకుడు మన నెల్లూరుకు గర్వకారణం. పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చడంలో అజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇటు వంటి సమర్థులైన నాయకులు జనసేనలో ఉంటే, మార్పు త్వరగా వస్తుందని



తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం నెల్లూరు జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో పేద మహిళలకు, చీరలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పావుజెన్ని చంద్ర శేఖర్ రెడ్డి, నూనె మల్లిఖార్జున యాదవ్, గునుకుల కిషోర్ కృష్ణా రెడ్డి, రవి, హరిరెడ్డి, కరీం, సుధా మాధవ్, గర్రం కిషోర్, మహేష్ శర్మ, మస్తాన్, మనోజ్, జమీర్, సురేష్ సుల్తాన్ భాషా, శ్రీకాంత్, అలేఖ్, సూర్య, మహిళా నాయకులు, కస్తూరి, నందిని, ప్రసన్న, కృష్ణవేణి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అజయకుమార్‌కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధానలక్ష్యం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల నిర్మూలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని విజ్ఞాన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జీ.నారాయణరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా వ్యతిరేకంగా స్థానిక విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో గురువారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం కాలేజీ అకడమిక్ ఇన్‌ఛార్జ్ సీ.హెచ్.కృష్ణ, అధ్యాపకులు మనోహర్, ప్రతాప్, ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రాజులపాడులో వ్యక్తి ఆత్మహత్య



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ఇర్లపాడు పంచాయతీ రాజుల పాడు అటవీ ప్రాంత సమీపంలో చెట్టుకు ఊరేసుకొని ఓ వ్యక్తి గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రాజులపాడు గ్రామానికి చెందిన నారు బక్కిరెడ్డి (70) మనస్థాపంతో ఉరేసుకుని మృతి చెందాడు. ఈ వ్యక్తికి పక్షవాతంతో బాధపడుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలో నొప్పులకు తాళలేక అనారోగ్యం పాలై ఉన్న తరుణంలో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు, పోలీసులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్‌పై అసభ్యకర వ్యాఖ్యలపై కేసు నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యుల పట్ల అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి గురువారం తెలిపారు. ఉదయగిరి పట్టణం మంగళగిరి కాలనీకి చెందిన గాజులపల్లి మధు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యుల పట్ల అసభ్యకర పదజాలంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రైల్ ఢీకొని వ్యక్తి మృతి



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు ఆకు పచ్చ ఆఫ్ హ్యాండ్ టి షర్ట్, బ్లూ రంగు షాట్ ధరించి ఉన్నాడని రైల్వే ఎస్ఐ హరి చందన తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# బలవంతపు వసూళ్ల పైన సీపీఎం పోరాటం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో ఇంటి పన్నులు, కొళాయి పన్నుల బలవంతపు వసూళ్లపై ప్రజలతో కలిసి గురువారం ఉదయం నెల్లూరు సిటీ నియోజకవర్గం 54వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ మూడు జెండాల సెంటర్ నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సీపీఎం నాయకులు సచివాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నెల్లూరు నగరంలో ఇంటి పన్నులు - కొళాయి పన్నుల వసూళ్ల పేరుతో కార్పొరేషన్ అధికారులు ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. జల జీవన్ మిషన్ పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీరు సరఫరా చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్తుంటే, నెల్లూరు కార్పొరేషన్లో మాత్రం వేల రూపాయలు ప్రతి ఇంటికి కొళాయి పన్నులు విధిస్తున్నారు అని తెలిపారు. ఖజానా నింపుకోవడం కోసం దౌర్జన్యాలు చేయడం తగదు అని బలవంతపు వసూలను తక్షణమే ఆపాలి అని డిమాండ్ చేశారు. ఇంటి పన్నుపై విధించి యున్న అధిక వడ్డీని తక్షణమే మాఫీ చేసి ఉచితంగా కొళాయిలలో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలి అన్నారు. వేధింపులు ఆపకపోతే నెల్లూరు నగర ప్రజలను సమీకరించి త్వరలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని సీపీఎం




నెల్లూరు నగర కమిటీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ. నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్, ఎన్‌వి సుబ్బమ్మ, కె.చెంగయ్య, కె.వి.రమణారెడ్డి, షేక్ జాఫర్, పి.వేణు, షేక్ ఫయాజ్, శాఖా కార్యదర్శులు కే సంపూర్ణమ్మ, ఆదిలక్ష్మి, జి.మురళి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, ప్రజా సంఘాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సతీష్‌రెడ్డి ప్రతిభకు దక్కిన గౌరవం

## భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త : కుడుముల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులుకావడం ఆయన ప్రతిభకు దక్కిన గౌరవమని ఆత్మకూరు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ సతీష్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి ప్రభుత్వ సలహాదారుగా నియమించగా తనకు అత్యంత ఆప్తుడైన కుడుముల సుధాకర్‌రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు మండలం మహిమలూరుకు చెందిన డాక్టర్ సతీష్‌రెడ్డి ఇటీవలనే డిఆర్‌డివో లో ఉద్యోగవిరమణ గావించగా ప్రభుత్వం సలహాదారుగా క్యాబినెట్ హోదాలో నియమించడం అత్యంత సంతోషదాయకం, గర్వకారణమన్నారు. సతీష్‌రెడ్డి దేశసాంకేతికసలహాదారుగా తన ప్రతిభతో అనేక పరిశోదనలు గావించి ఆఫలితాలను దేశానికి అందించిన శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన సేవలను వినియోగించుకోవాలని, ఆయన ప్రతిభను గుర్తించిన ముఖ్యమంత్రి సలహాదారుగా నియమించారని కుడుముల పేర్కొన్నారు. సతీష్‌రెడ్డి ప్రతిభకు లభించిన గుర్తింపుగా అభివర్ణించారు. డాక్టర్ సతీష్‌రెడ్డి తప్పకుండా ఆయనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయగలరని, తగిన గుర్తింపు తేగలరని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడగలరని కుడుముల పేర్కొన్నారు. దాంతోపాటు ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి ప్రదాత అని, ఆయన నేతృత్వంలో ఆత్మకూరు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని, ఈప్రాంతానికి చెందిన డాక్టర్ సతీష్‌రెడ్డి క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా నియమితులైనందున ఈ ఇరువురి సమన్వయంతో ఆత్మకూరు నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందగలదని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా డాక్టర్ సతీస్‌రెడ్డికి కుడుములతోపాటు పలువురు నాయకులు కూడా అభినందనలు తెలిపారు.

# చింతారెడ్డిపాలెంకు వెళ్ళే దారిలో వున్న జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మించాలి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కు మీదుగా చింతారెడ్డిపాలెం కు వెళ్ళే దారిలో వున్న జాతీయ రహదారి వద్ద నిత్యం ట్రాఫిక్ అంతరాయం, యాక్సిడెంట్లు జరుగుతున్న దృష్ట్యా అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ 2024 అక్టోబర్ 30వ తేదీన తిరుపతిలో జరిగిన దిశా సమావేశం నందు తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తికి, 2025 ఫిబ్రవరి 21వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్ పర్సన్, 20పాయింట్ ప్రోగ్రామ్, ఆంధ్రప్రదేశ్ లంకా దినకర్‌కి వినతి పత్రాలను నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అందచేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ ఎంపీ డి.కె. అరుణ కి కూడా అండర్ పాస్ నిర్మించుటకు కృషి చేయవలసినదిగా వినతి పత్రమును అందించడం జరిగినది.సదరు విషయమై, ఎం.గురుమూర్తి, లంకా దినకర్ , కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. అదేవిధంగా 20వ తేదీ మహబూబ్ నగర్ ఎంపీ డి.కె. అరుణ కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని చింతారెడ్డిపాలెం వద్ద అండర్ పాస్ విషయమై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి తీసుకెళ్ళడంతో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి అండర్



పాస్ మంజూరు చేస్తామని తెలియజేశారు. అలాగే ఈ విషయమై వెంటనే స్పందించిన కేంద్ర మంత్రివర్యులు నితిన గడ్కరికి సదరు విషయం కేంద్ర మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్ళిని తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి కి, చైర్ పర్సస్, 20 పాయింట్ ప్రోగ్రామ్, ఆంధ్రప్రదేశ్ లంకా దినకర్‌కి, మహబూబ్ నగర్ ఎంపీ డి.కె. అరుణకి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కనుల పండువగా శ్రీ రంగనాథుని తెప్పోత్సవం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామివారిని విశేష పుష్పాలతో శోబాయమాయంగా అలంకరించిన తెప్పపై స్వామి అమ్మవార్లకు ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు అశేషంగా విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయకర్తలుగా శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి భక్తమండలి వారు వ్యవహరించారు. డీఎస్పీ సింధు ప్రియ తెప్పోత్సవం ఏర్పాట్లను దగ్గరుండి పర్యేక్షించారు. ఈ కార్యక్రమంకు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసరు జే.శ్రీనివాస రావు, ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, దేవస్థాన సిబ్బంది, అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల అందజేత

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలోని ఉదయగిరి-సీతారామపురం మార్గంలో ప్రవేశపెట్టిన గిఫ్టస్కీమ్ విజేతలకు గురువారం డీఎం శ్రీనివాసరావు లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామపురం మార్గంలో టిక్కెట్ ద్వారా గిఫ్ట్ స్కీమ్‌లో పాల్గొనే అవకాశం ప్రయాణీకులకు కల్పించామన్నారు. మొదటి బహుమతి షేక్ గాజుల జాఫర్ హుస్సేనీ, ద్వితీయ బహుమతి షేక్ సమీనాలు దక్కించుకోవడంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆనకట్ట సుందరీకరణ పనుల పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామకొలను పథకంలో భాగంగా ఉదయగిరి ఆనకట్టకు జరుగుతున్న సుందరీకరణ పనులను గురువారం ఆత్మకూరు జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. సుందరీకరణ పనుల్లో భాగంగా కట్ట రివిట్మెంట్, మట్టి పనులు పూర్తి చేశామన్నారు. ఇక కట్టపై ఫార్కింగ్ టైల్స్, సోలార్ దీపాలు, బెంచీలు ఏర్పాటు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులు కొరకు కొలతలు సేకరించడం జరిగిందన్నారు. నెల రోజుల్లో సుందరీకరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ కందుకూరి చంద్రమౌళి, ఏఈ వేణు, గుత్తేదారు అక్కి భాస్కర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైవీ హనుమారెడ్డి కుటుంబ సభ్యులను ఆనం పరామర్శ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ స్వర్గస్తులైయ్యారు. నెల్లూరులోని వై.వి.సుబ్బారెడ్డి సోదరులు వై.వి.హనుమారెడ్డిని వారి నివాసం నందు కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి విద్య కోర్సులపై అవగాహన సదస్సు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని బాపూజీ నగర్‌లో ఉన్న కొరీడ్ సంస్థ ఆఫీసు నందు గురువారం కోరీడ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.జైపాల్ ఆధ్వర్యంలో చదువుకొని గ్రామాలలో గృహాల వద్ద ఖాళీగా ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు పలు వృత్తి విద్య కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ వృత్తి విద్యలో నైపుణ్యత కలిగిన వారిచే విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్ రేడియో, టీవీ, సెల్ ఫోన్, ఎలక్ట్రిషన్, వైన్డింగ్ పలు కోర్సులపై అవగాహన కల్పించారు. నిరుద్యోగులు ఈ కోర్సులలో చేరి వారి కాళ్ళ మీద వారు నిలబడుటకు ఈ వృత్తి విద్య కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరీడ్ సంస్థ సూపర్‌వైజర్ డి.సునీల్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లు పరిశీలన : కమిషనర్





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ సూర్యతేజ గురువారం వివిధ డివిజన్లో పర్యటించి స్థానిక పార్కులలో మౌలిక వసతుల సౌకర్యాలను పరిశీలించారు. పర్యటనలో భాగంగా 40వ డివిజన్ మూలపేట వాటర్ ట్యాంక్ పార్క్, 42వ డివిజన్, ఏఆర్సి ఫంక్షన్ హాల్ బ్యాక్ ఖుద్దూస్ నగర్ పార్క్, అమీన్ నగర్ పార్క్, 44వ డివిజన్ మహబూబ్ ఖాన్ పార్క్ నియర్ కలెక్టరేట్, 48 ఏపీజే అబ్దుల్ కలాం పార్క్, 47 గుప్తా పార్క్ లను సందర్శించారు. అన్ని పార్కులలో క్రీడా పరికరాలు, జిమ్ వస్తువులు, చిన్నారులకు ఆటవిడుపు పరికరాలు, వాకింగ్ ట్రాక్, బెంచీలు, పచ్చదనం, మరుగుదొడ్ల సౌకర్యం, మంచినీటి వసతి, పార్కుల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం, విద్యుత్ వెలుగులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక కుక్కలగుంట వెహికల్ షెడ్ ను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా వెహికల్ షెడ్ ద్వారా జరుగుతున్న వివిధ కార్యక్రమాలను కమిషనర్ పర్యవేక్షించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, లాగ్ బుక్, డీజిల్ మీటర్ల రీడింగ్, వాహనాల మైలేజీ, వాహనాల మరమ్మతు పనులు, తదితర అంశాలను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రజలకు టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడీ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రకాష్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వ సలహాదారుగా ఆత్మకూరు సతీష్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం మహిమలూరుకు చెందిన డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డిని రాష్ట్రప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్‌హోదాలో నియమించారు. ప్రముఖ శాస్త్రవేత్త, భారత రక్షణశాఖ సాంకేతిక సలహాదారుడు, భారతఅంతరిక్షపరిశోధనాసంస్థ మాజీ చైర్మెన్, ఏరోనాటికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సతీష్‌రెడ్డి ఇటీవల ఉద్యోగవిరమణ గావించగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనలోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. గతంలో అప్పటి ప్రముఖశాస్త్రవేత్త, భార రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ సహచరుడుగా డాక్టర్ సతీష్‌రెడ్డి పనిచేశారు. అత్యంత ప్రతిభాశాలిగా, ప్రముఖ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన సతీష్‌రెడ్డిని కేంద్రప్రభుత్వ రక్షణశాఖ సలహాదారుగా నియమించారు. ఆయనకు పలు విశ్వవిద్యాలయాలవారు డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ సతీష్‌రెడ్డి రాష్ట్రప్రభుత్వ సలహాదారుగా నియమితులుకావడం పట్ల నెల్లూరు జిల్లాకు, ఆత్మకూరు తాలూకాకు గర్వకారణంగా సర్వత్రా భావిస్తున్నారు. విద్యార్థిదశనుండే జాతీయభావాలు కలిగి ఆదశనుండే అత్యంత ప్రతిభావంతుడుగా రాణించిన డాక్టర్ సతీష్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి దేశస్థాయిలో తగు గుర్తింపు పొందారు. తాజాగా క్యాబినెట్ హోదాలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల ఆత్మకూరుకు చెందిన వివిద రాజకీయ పార్టీల, వివిద స్వచ్చంద సంస్థల ప్రతినిధులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# గేట్‌లో మెరిసిన మెట్ట ఆణిముత్యం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గేట్ పరీక్షా ఫలితాల్లో ఉదయగిరి మండలం జీ.చెర్లోపల్లి పంచాయతీ వడ్డిపాళెం గ్రామానికి చెందిన దేవండ్ల శేఖర్ అలిండయా స్థాయిలో ఈసీఈ విభాగంలో 425వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. గ్రామానికి చెందిన దేవండ్ల వెంకటేష్, నరసమ్మల కుమారుడు శేఖర్. తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోవడంతో తల్లి కూలి పనులు చేసి బిడ్డను చదివించింది. శేఖర్ ప్రాథమిక విద్య గ్రామంలో పూర్తి చేయగా, 6 నుంచి 10వ తరగతి వరకు నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ ఉదయగిరిలోని మేకపాటి వెంకురెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల, బీటెక్ జేఎన్టీయూ కలికిరిలో పూర్తి చేశాడు. చిన్నతనం నుంచే శేఖర్ విద్యలో రాణిస్తున్నాడు. పదో తరగతిలో 9.5 జీపీఏ, ఇంటర్లో 958 మార్కులు, ఎంసెట్ 13790 ర్యాంకు సాధించాడు. ఏలాంటి శిక్షణ తీసుకోకుండా గేట్ పరీక్షలు రాసి తొలి ప్రయత్నంలోనే 425వ ర్యాంకు సాధించి తన ప్రతిభ చాటాడు. ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేసి ఉద్యోగం సాధించడమే తన ధ్యేయమని శేఖర్ పేర్కొన్నాడు.

# ఆత్మకూరులో అప్పుడే భానుడి భుగభుగలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అప్పుడే ఎండవేడిమి బెడద తీవ్రంగా ఉంటోంది. భానుడి భుగభుగలు సెగలుపొగలుగా ఉంటూ అందరికీ ఇబ్బందికరంగా ఉంటోంది. మార్చినెల పూర్తి కాకముందే మేనెలను తలపిస్తోంది. గత మూడురోజులుగా గమనిస్తుంటే మధ్యాహ్న సమయంలో 42డిగ్రీల ఉష్ణోగ్రత కన్పిస్తోంది. మధ్యాహ్నం 12గంగల నుండే ప్రధాన రహదారి నిర్మానుష్యంగా ఉంటోంది. జనాలు ఇల్లువదిలి బయటకు రావాలంటే గ్రీష్మతాపానికి భయపడిపోతున్నారు. పరిక్షల సమయం కావడంతో మధ్యాహ్నం సమయంలో విద్యార్థులు బాగా ఇబ్బందిపడుతుండగా వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఏప్రెల్, మేనెలల్లో ఎండతీవ్రత అధికంగా ఉంటూ 45డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుండేది. ఈదఫా మార్చినెల సగం నుండే 40డిగ్రీలు దాటి 42వరకు నమోదవుతోంది. చిన్నపిల్లలను ఏదేని పనిమీద బయటకు తీసుకెళ్ళాలంటే తలకు గుడ్డలు కప్పుకొని ఆటోల్లో వెళుతూ కన్పిస్తున్నారు. ఏదేమైనా మార్చినెలలోనే భానుడు తన ప్రతాపం చూపుతుండడంతో ఇక ఏప్రెల్, మేనెలల్లో ఎంతటి తీవ్రంత ఉంటుందో అని సర్వత్రా కలవరపడుతున్నారు.



# భగ్గు మంటున్న భానుడు.. తల్లడిల్లుతున్న ప్రజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం మార్చి నెల పూర్తి కాకముందే భానుడు భగ్గుమంటున్నాడు ప్రజలు వేసవిని తట్టుకోలేక తల్లడిల్లిపోతున్నారు. దానికి తోడు కరెంటు సరఫరా కూడా లేకపోవడంతో ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. ఉదయం 10 గంటల నుండి ఎండ తీవ్రత పెరుగుతూ ఉంది సాయంత్రం నాలుగు గంటల సమయం అయినా ఎండ వేడిమి తగ్గకపోవడంతో బయటకు వచ్చేందుకు సందేహిస్తున్నారు. ఏప్రిల్, మే నెల వచ్చిందంటే ఎండలు మరింత తీవ్రతరం అయితే అసలు తట్టుకోవడం కష్టంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఎండ బాధల నుండి తట్టుకునేందుకు శీతల పానీయాలు కరవుచ్చకాయలను ఆశ్రయిస్తున్నారు. ఏదేమైనా తగిన జాగ్రత్తలను వహించే ఎండ బారి నుండి తప్పించుకోవాలని ప్రజల ఆలోచిస్తున్నారు.

# బులియన్ మార్కెట్ దుకాణాలపై అధికారుల తనిఖీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో బిజిలి బజార్లో వ్యాపారం నిర్వహిస్తున్న బులియన్ మార్కెట్ వారిపై గురువారం జీఎస్టీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. అక్కడ కొన్ని దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడం అమ్మకాలు కొలుగోలు సరిగా ధమాషా ప్రకారం నిర్వహిస్తున్నారా.. లేదా.. అనేది అక్కడ అడిగి తెలుసుకోవడం రికార్డులు సరిగా లేని వారిపై విచారించి తగు చర్యలు తీసుకోనేందుకు సిద్ధమయ్యారు. కావలి పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఈ దుకాణదారులు తమ వ్యాపారాలలో వస్తున్న లాభనష్టాలపై జీఎస్టీ ప్రభుత్వానికి సరిగా చెల్లించడం లేదు అనే విమర్శలపై స్పందించినట్లు సమాచారం.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

● సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి, రెవెన్యూ పరంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీని విచారణ భాగంగా పెద్దిరెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 231/1లో ఉన్న రెండు ఎకరాల భూమి పై వచ్చిన ఫిర్యాదును పరిశీలించి, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి యొక్క పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎన్.చెంచయ్య, కార్యాలయ సీనియర్ జూనియర్ సహాయకులు శ్రీనివాసరావు, సుభాని, వీఆర్వో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కట్లలో మంగళకట్ట జగనన్న కాలనీవాసులు

- ప్రశాంతమ్మ కరుణించమ్మ ఆదుకోవమ్మ
- కుళాయిలు లేవు డ్రైనేజీ లేదు
- ఇటు వచ్చారు.. అటు వెళ్లారు
- సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోపోలేని వైనం
- దాతృత్వానికి మరో పేరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- గత ప్రభుత్వంలో స్థలం ఇచ్చారు అభివృద్ధి మరిచారు
- కాంట్రాక్టర్ల విషయంలో గోల్మాల్ హౌసింగ్ శాఖ పాత్ర ఉందని ఆరోపణలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం మంగళకట్ట జగనన్న కాలనీలలో నీటి వసతి లేకపోవడంతో కాలనీవాసులు ఇక్కట్లకు గురవుతున్నారు. అలాగే డ్రైనేజీ సదుపాయం కూడా లేకపోవడంతో వారి అవస్థలు అన్ని ఇన్ని కావనే చెప్పాలి. వీరు పేదవారు కావడంతో వీరికి గత వైసీపీ ప్రభుత్వంలో 9 అంకణాలు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఉన్నారు. కొంతమంది హౌసింగ్ ద్వారా ఇల్లులు ఏర్పాటు చేసుకొనగా మరి కొంతమంది లబ్ధిదారులు డబ్బులు లేకపోవడంతో బిల్లులు ఆలస్యంగా వస్తుండడంతో కొన్ని ఇండ్లు బేస్ మెంట్స్ వరకే ఆగిపోయి ఉన్నాయి. మరికొన్ని లెంటల్ వరకు ఆగిపోయి ఉన్నాయనేది ప్రస్తావన చేసుకోవచ్చు. అలాగే ముఖ్యమైన విషయం చెప్పుకోవాలంటే ఈ కాలనీలో కనీసం వసతులు లేకపోవడంతో కొంతమంది ఇక్కడ ఇల్లులు నిర్మించుకోవాలంటే అనేక రకాల ఆలోచనలు చేస్తూ వెనకడుగు వేస్తున్నట్లు కూడా తెలుస్తుంది ఇక విధిలేని పరిస్థితిలో ప్రభుత్వం స్థలాలు కలిగిన వారు ఒక తేదీలోగా ఇల్లు నిర్మించుకోకపోతే అలాంటి వారి స్థలాలు మరొకరికి ఇవ్వడం జరుగుతుందని చెప్పినట్లు కూడా తెలుస్తోంది. అయితే ఇటీవల బుచ్చి చైర్పర్సన్, నూతనంగా బుచ్చి నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ జగనన్న కాలనీని పరిశీలించడం జరిగింది. అయితే చైర్ పర్సన్ మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆలోచనతో కాలనీవాసులకు మంచినీటి ట్యాంకుల ద్వారా కొద్ది రోజులు సదుపాయం కల్పించినట్లు తెలుస్తోంది. ఇక కథ మామూలు పరిస్థితి అనని చెప్పగానే చెప్పవచ్చును. ప్రస్తుతం కొంతమంది సొంత నగదుతో బోర్లు వేసినప్పటికీ అందులో మురికి నీరు జవనీరు రావడంతో వాడుకోవడానికి ఉపయోగకరంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఇక్కడ కాలనీవాసుల పరిస్థితిని పరిశీలించినట్లయితే రెక్కాడితే గానిడొక్కాడని పరిస్థితి. అనునిత్యం ఎవరికి తగిన పనిని వారు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి. దాతృత్వానికి మరో పేరుగా చెప్పబడుతున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. వర్షాకాలంలో ఎర్రమట్టి రోడ్లు బురద మయమవుతాయి, ఎండాకాలంలో ఉక్క పోత, చుట్టుపక్కల కంపచెట్లు పొదలతో దర్శనమిస్తునడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా పాములు, తేళ్లు మండ్రగప్పలు ఇళ్లల్లోకి వస్తున్న పరిస్థితిని కూడా గమనించగలిగితే కాలనీవాసుల దుస్థితి ఏంటో అర్థమవుతుంది. కాలనీవాసుల పట్ల కరుణ చూపి దయార్ద్ర హృదయంతో ఈ కాలనీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా దృష్టి సారించగలిగితే కాలనీవాసుల గుండెల్లో హత్తుకుని అలాగే ఆమెను జీవితాంతం గుర్తు పెట్టుకునే పరిస్థితులు కూడా ఉంటాయనేది సత్యంగా చెప్పవచ్చు. ఇప్పటికే నియోజకవర్గంలో వారి ట్రస్టు ద్వారా పేదలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి పదంలో ప్రశాంతి రెడ్డి ముందుకు వెళ్తుంది అని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటూ ఆమెను గురించి మంచిగా అనుకుంటున్నారు. అలాగే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పెద్ద మనసుతో ఆలోచించి ఒకసారి మంగళకట్టులోని జగనన్న కాలనీని సందర్శించాలని కూడా ప్రజలు నిర్ణయించుకుంటున్నారు. పేదల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని లక్ష్యమని పరిపాలనలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే జగనన్న కాలనీపై దృష్టి పెట్టి అభివృద్ధి దిశలో పయనించేందుకు చొరవ చూపి చేయాలని స్థానిక కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## 22న సామాజిక తనిఖీ బహిరంగ వేదిక



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులపై ఈనెల 22వ తేదీన సామాజిక తనిఖీ బహిరంగ వేదిక కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం ఏపీఓ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రారంభమైన సామాజిక తనిఖీలు శుక్రవారం నాటికి పూర్తి అవుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు సామాజిక తనిఖీ బహిరంగ వేదికలో నివేదికను వివరిస్తామని అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ అన్నారు.

## తాళ్ల నరసింహ స్వామిని కలిసిన శైలేష్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జాగాబత్తిన శైలేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర చేనేత నామినేటెడ్ పదవుల్లో డైరెక్టర్ పదవి పొందిన తాళ్ల నరసింహ స్వామిని ఆయనఇంటి వద్ద ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేసినారు. శైలేష్ తోపాటు ఈ కార్యక్రమంలో యర్రా ధనంజయ, చప్పరం మల్లికార్జునరావు, మారెం మురళీకృష్ణ, పడవల శ్రీనివాసులు, గుంటూరు ప్రసాద్, పముజుల ఉమామహేశ్వరరావు, ధోని పత్తి వెంకటరమణయ్య, వారి కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డిపాలెం దేవాంగ ఆడపడుచులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తున్న వెలుగొండ సాధన సమితి సభ్యులు



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 23న ఉదయగిరి షాదీమంజిల్లో వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి హాజరై సంఘీభావం తెలిపాలని గురువారం స్థానిక పె ట్రోల్ బంక్ ఆవరణలో సాధన సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయ రామిరెడ్డిలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు, ఉదయగిరి, దుత్తలూరు మండలాల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీనిర్మాణంపై దృష్టిసారించిన వైసీపీ

- ఆత్మకూరులో పలువురికి పదవులు
- నూతన కార్యవర్గాలపై కసరత్తులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌కాంగ్రెస్ అధిష్టానం పార్టీ ప్రక్షాళనకు పూనుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా పార్టీప్రక్షాళనకు పూనుకొంది. అందులోభాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నాలుగు నెలలక్రితం నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడుగా నియమించారు. దాంతోపాటు ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురికి జిల్లా పదవులు కట్టబెట్టారు. మండలాలకు నూతన అధ్యక్షులను నియమించారు. ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ అనుబంధ సంఘాలకు నూతనంగా అధ్యక్షులను నియమించారు. ఈపరిణామాలు ఆత్మకూరులో ఆసక్తికర చర్చనీయంశంగా మారింది. వైసీపీ ఏర్పాటయ్యాక నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించారు. మండలాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేయకుండా అనుబంధ సంఘాలకు అధ్యక్షులను నియమించడం, వారు ఆపదవికే పరిమితమయ్యారే తప్ప మిగతా కమిటీలను నియమించడం, నియోజకవర్గ, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులుగా నియమితులైనవారు ఆయా నియోజకవర్గాల్లో, జిల్లాలో పర్యటించి నియామకాలు చేయడంకానీ జరగనేలేదు. పార్టీ అధికారంలో ఉన్నా సంస్థాగతంపై అధిష్టానం దృష్టి సారించిన దాఖలాలు లేవు. 9నెలల క్రితం ఎన్నికల్లో వైసిపి ఘోరపరాజయం పాలైనవిషయం తెలిసిందే. కొన్ని నెలలు మౌనంగా ఉన్న అధిష్టానం అనంతరం పార్టీసంస్థాగతంపై దృష్టి సారించడం, పార్టీని ప్రక్షాళన చేయడంపై దృష్టి సారించినట్లుగా కన్పిస్తోంది. రెండునెలల క్రితం ఆత్మకూరు నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళనకు అధిష్టానం శ్రీకారం చుట్టింది. ఈమేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ నియోజకవర్గానికి చెందిన 7మందికి జిల్లా వైసీపీ కమిటీలో చోటు లబించింది. దాంతో పాటునియోజకవర్గంలో ఆరు మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా రెండు మండలాలు మినహా మిగతా మండలాలకు వైసిపి అధ్యక్షులుగా కొత్త నాయకులను నియ మించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్యను జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడుగా, వల్లభనేని రాజేంద్ర నాయుడును జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, వేలూరు తిరుపతినాయుడును జిల్లా ప్రధానకార్యదర్శిగా, పులిమి రమేష్‌రెడ్డిని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, చిట్టెం శ్రీనివాసులును జిల్లా కార్యదర్శిగా, బి. జనార్ధన్ రెడ్డిని జిల్లా కార్య దర్శిగా, షేక్ కరిముల్లాను జిల్లా అధికారప్రతినిధిగా నియమించారు. ఆత్మకూరు మండల వైసిపి అధ్యక్షుడుగా గతంలో ఉన్న చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డిని, ఏఎస్‌పేట మండల వైసిపి అధ్యక్షుడుగా గతంలో ఉన్న పందిళ్ళపల్లి సుబ్బారెడ్డిని నియమించారు. ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడుగా నాగులపాటి ప్రతాప్ రెడ్డిని, అంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడుగా బిజివేముల పిచ్చిరెడ్డిని, చేజర్ల మండల వైసీపీ అధ్యక్షుడుగా బోయళ్ళ మాలకొండారెడ్డిని, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడుగా చెన్ను వెంకటేశ్వరరెడ్డిని, సంగం మండల వైసీపీ అధ్యక్షుడుగా పులగం శంకర్‌రెడ్డిని నియమించారు. దాంతోపాటు తాజాగా ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీకేంద్ర కార్యాలయం జాబితా విడుదల చేశారు. వైసీపీ యువజనవిభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి తారక్ నాథ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా పెమ్మసాని ప్రసన్నలక్ష్మి (జెడ్పిటిసి), రైతువిభాగం అధ్యక్షుడుగా ఏటూరు రఘురామిరెడ్డి, బిసి విభాగం అధ్యక్షుడుగా చెవుల శ్రీనివాసులు, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా మాని కలచందు, మైనారిటి విభాగం అధ్యక్షుడుగా షేక్ సంధాని, క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా నందవరం ప్రతాప్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్య క్షుడుగా చెరుకూరు కామాక్షయ్యనాయుడు, ఆర్‌టిఐ విభాగం అధ్యక్షుడుగా సానా వేణుగోపాల్ రెడ్డి, వాలెంటీర్స్‌విభాగం అధ్యక్షుడుగా ఒంటేరు సుధీర్‌రెడ్డి, గ్రీవెన్స్‌విభాగం అధ్యక్షుడుగా మన్నెం దశరధరామిరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా రాచపూడి రమేష్, వీవర్స్‌విభాగం అధ్యక్షుడుగా ముప్పూరి రమణయ్య, వైఎస్‌ఆర్‌టియుసి అధ్యక్షుడుగా కూరపాటి ప్రసాద్ రెడ్డి, లీగల్‌విభాగ అధ్యక్షుడుగా నందా ఓబులేశు, కల్చరల్ విభాగం అధ్యక్షు డుగా చీర్ల శ్రీనివాసులు, సోషల్‌మీడియా విభాగం అధ్యక్షుడుగా జి.బాల అంకయ్య, ఐటి విభాగ అధ్యక్షుడుగా గజ్జల నాగార్జునరెడ్డి, ప్రచారవిభాగం అధ్యక్షుడుగా అంబటి కృష్ణారెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడుగా షేక్ షబ్బీర్, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడుగా ఏ.కోటిరెడ్డి, బూత్‌కమిటీ విభాగం అధ్యక్షుడుగా సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డిలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేశారు. అయితే నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడుగా నియమితులైన బొమ్మిరెడ్డి కుటుంబానికి చెందిన బిఎస్ఆర్ హెల్త్ అండ్‌ఎడ్యుకేషన్ సొసైటి ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్ నాథ్‌రెడ్డి ఆ పదవిని తిరస్కరించారు. ఏదేమైనా పార్టీ ఆవిర్భావం నుండి లేనివిధంగా, అధికారంలో ఉన్నప్పటికీ లేనివిధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇటీవల పరిణామాలు చూస్తుంటే పార్టీ ప్రక్షాళనకు, పటిష్టతకు చర్యలు తీసుకుంటూ క్యాడర్‌లో ఉత్సాహం నిలిపే ప్రయత్నం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.